ఉన్నత విలువలు గల పౌరులుగా ఎదగాలి

ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

కాప్రా, ఫిబ్రవరి 11: విద్యార్థులు విద్యా బుద్ధులతో పాటు సమాజంలో ఉన్నత విలువలు గల పౌరులుగా ఎదుగాలని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి సూచించారు. ఆదివారం కుషాయిగూడ జడ్పీ హైస్కూల్ వార్షికోత్సవానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే విచ్చేసి మాట్లాడారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ చక్కటి విద్యాప్రమాణాలతో, నైతిక విలువలతో విద్యార్థులను తీర్చిదిద్దాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉందని అన్నారు. కార్యక్రమంలో కుషాయిగూడ సీఐ మహేశ్, హెడ్మాస్టర్ బాబు రెడ్డి, రమేశ్‌రెడ్డి, రంగారెడ్డి, ఎస్ఐ భద్రయ్య, ఉపాధ్యాయులు, బీఆర్ఎస్ నాయకులు,స్థానికులు పాల్గొన్నారు.

కార్పొరేటర్‌కు సన్మానం

మల్లాపూర్: మల్లాపూర్ బీఆర్ఎస్ కార్పొరేటర్‌గా రెండోసారి ఎన్నికై 3 సం వత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా కార్పొరేటర్ పన్నాల దేవేందర్‌రెడ్డికి, ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి శుభాకాంక్షలు తెలిపి సన్మానించారు.

జడ్పీ హైస్కూల్ వార్షికోత్సవంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

వైభవంగా శ్రీవారి కల్యాణం

ఆనంద్‌బాగ్ చౌరస్తాలోని శ్రీ లక్ష్మీవేంకటేశ్వరస్వామి ఆలయంలో శ్రీదేవి, భూదేవి సమేత శ్రీనివాసుడి కల్యాణం ఆదివారం వైభవంగా నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు ముడుంబై వెంకటరమణా చార్యులు ఉత్సవమూర్తులను పట్టువస్త్రాలతో సర్వాంగ సుందరంగా అలంకరించి .. కల్యాణాన్ని ఘనంగా నిర్వహించారు.

– నేరేడ్‌మెట్, ఫిబ్రవరి 11

నేడు కిట్లు పంపిణీ

శామీర్‌పేట, ఫిబ్రవరి 11: మేడ్చల్ జిల్లా అథ్లెటిక్స్ జట్టుకు కిట్లను పంపిణీ చేయనున్నట్లు మేడ్చల్ జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆర్గనైజింగ్ కార్యదర్శి కూరపాటి రాజశేఖర్ ఆదివారం తెలిపారు. సోమవారం తెలంగాణ క్రీడా పాఠశాల హకీంపేటలో జిల్లా జట్టుకు ఎంపికైన క్రీడాకారులు హాజరు కావాలని కోరారు. వివరాలకు 9849612733 కి సంప్రదించాలని కోరారు.

పేదలకు వరం.. ఉచిత వైద్య శిబిరాలు

మల్లాపూర్, ఫిబ్రవరి 11 : మీర్‌పేట్ హెచ్‌బీకాలనీ డివిజన్ వేంకటేశ్వరనగర్ కాలనీలోని షిర్డీ సాయిబాబబా ఆలయం 29వ వార్షికోత్సవం సందర్భంగా సాయిబాబా సంస్థాన్ ట్రస్టు ఆధ్వర్యంలో ఆదివారం ఎంఎస్ రెడ్డి లయన్స్‌క్లబ్ సహకారంతో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరాన్ని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి,మాజీ ఎమ్మెల్యే బండారి రాజిరెడ్డి,కార్పొరేటర్ ప్రభుదాస్ లతో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ జి. శ్రీనివాస్‌రెడ్డి, ట్రస్టు అధ్యక్షుడు పాండు, కార్యదర్శి వసంతరావు, వీర భద్రరావు, , పివిజి. రాజారావు, నాదంచారి, మాలాద్రి, రమాదేవి, నాగయ్య, విఠల్, సురేశ్ గౌడ్, భరత్‌సింగ్, సుబ్బలక్ష్మి, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

వైద్య పరీక్షలు చేయించుకుంటున్న మాజీ ఎమ్మెల్యే బండారి రాజిరెడ్డి.. చిత్రంలో ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి, తదితరులు

ఎన్ఐఎన్ కాలనీ ప్రధాన కూడలిలో..

బోడుప్పల్, ఫిబ్రవరి11:నీలిమా దవాఖాన వైద్యుల సహకారంతో ఎన్ఐఎన్ కాలనీ ప్రధాన కూడలిలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరాన్ని బోడుప్పల్ 5వ డివిజన్ కార్పొరేటర్ సింగిరెడ్డి పద్మారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఉచిత వైద్యంతో పాటు మందులు కూడా ఉచితంగా అందజేశారు. కార్యక్రమంలో పరిసర కాలనీవాసులు పాల్గొన్నారు.

హనుమాన్ నగర్ కాలనీలో..

పీర్జాదిగూడ, ఫిబ్రవరి11 : పీర్జాదిగూడ కార్పొరేషన్ పరిధి 20వ డివిజన్ హనుమాన్ నగర్ కాలనీలో ఆదివారం కార్పొరేటర్ కౌడె పోచయ్య ఆధ్వర్యంలో కమల దవాఖాన సౌజన్యంతో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో కాలనీ వాసులకు పలు వైద్య పరీక్షలు చేసి ఉచితంగా మందులను అందజేశారు.

విద్యార్థులకు బహుమతులు ప్రదానం

కాప్రా, ఫిబ్రవరి 11: విద్యార్థులు ఆత్మ రక్షణ, శారీరక మానసిక ఆరోగ్యం కోసం మార్షల్ ఆర్ట్స్‌లో శిక్షణ పొంది, వాటిలో ప్రతిభావంతులుగా ఎదుగాలని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి సూచించారు. మీర్‌పేట్ హెచ్‌బికాలనీ కృష్ణానగర్‌లో లయన్ ఆఫ్ జూడ మార్షల్ ఆర్ట్స్ ఆర్గనైజేషన్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో మార్షల్ ఆర్ట్స్‌లో శిక్షణ పూర్తి చేసుకున్న విద్యార్థులకు బెల్ట్ గ్రేడింగ్, బహుమతిప్రదానోత్సవానికి ఉప్పల్ ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా విచ్చేసి బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో కార్పొరేటర్ జే.ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ శ్రీనివాస్‌రెడ్డి, లయన్ ఆఫ్ జూడ వ్యవస్థాపకులు ఆర్.ప్రశాంత్ మెల్చి జెడెక్ ఎనొక్ ఎలిజా పాల్గొన్నారు.

శిల్పారామంలో నృత్యప్రదర్శనలు

వారంతపు సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా శ్రీమతి రమణి సిద్ధి ఆధ్వర్యంలో 'నెల నెల కళారాధన కార్యక్రమం ఆదివారం నిర్వహించారు. ఈసందర్భంగా కర్ణాటక గాత్రకచేరి, అన్నమాచార్య, రామదాసు, మీరాబాయి, పురందరదాసు, తులసిదాసు సంకీర్తనలను అక్షర, ఆద్య, శ్రావ్య, మౌక్తిక ప్రదర్శించారు. అదేవిధంగా కూచిపూడి నృత్యంలో భాగంగా ఆనంద నర్తన, భజ మానస, మూషికవాహన, ముద్దుగారే యశోద, అదిగో అల్లదిగో, కృష్ణ తరంగం, శివ తాండవం అంశాల్లో ప్రదర్శనలు చేపట్టారు. కార్యక్రమంలో శాన్వీ, గీత, భవ్య, ఇందు, సాహితి, మోక్ష, గోపిక పాల్గొన్నారు.

– ఉప్పల్, ఫిబ్రవరి 11

తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను ఆదివారం అల్వాల్ డివిజన్ కార్పొరేటర్ శాంతిశ్రీనివాస్ రెడ్డి కలిశారు. ఈ సందర్భంగా వారు మల్కాజిగిరి బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థిని గెలిపిస్తామని అన్నారు. *– మల్కాజిగిరి, ఫిబ్రవరి 11*

పార్టీ నాయకులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి

బీఆర్ఎస్ బహిరంగ సభను విజయవంతం చేద్దాం

మల్కాజిగిరి, ఫిబ్రవరి 11: బీఆర్ఎస్ పార్టీ బహిరంగ సభను విజయవంతం చేద్దామని మల్కాజిగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. ఆదివారం బోయిన్‌పల్లిలోని క్యాంప్ కార్యాలయంలో పార్టీ నాయకులతో 13న నల్గొండలో జరిగే పార్టీ బహిరంగ సభ ఏర్పాట్ల గురించి నాయకులతో ఎమ్మెల్యే సమీక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ జగదీశ్‌గౌడ్, పరశురాంరెడ్డి, అంజయ్య, ఉపేందర్ రెడ్డి, రాము యాదవ్, అనిల్‌కిశోర్, జీకే హన్మంతరావు, పరమేశ్, నరేందర్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, శివకుమార్, అనిల్, అతిక్ , తదితరులు పాల్గొన్నారు.

కార్మికుల పక్షాన బీఆర్‌టీయూ పోరాటం

మేడ్చల్, ఫిబ్రవరి 11: శిలా ఫోం కంపెనీలో బీఆర్‌టీయూ యూనియన్ స్థాపించి, కార్మికుల పక్షాన పోరాటం చేశామని మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. మేడ్చల్ పారిశ్రామిక వాడలో శీల ఫోం కంపెనీలో ఆదివారం ఏర్పాటు చేసిన కార్మికుల ఆత్మీయ సమ్మేళనంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తాము చేసిన పోరాటాల వల్ల ప్రతి కార్మికుడికి రూ.9500 వేతనం పెరిగిందన్నారు. అనంతరం రాజశేఖర్ రెడ్డి కార్మికులతో ఆత్మీయంగా మాట్లాడి భోజనం వడ్డించారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌టీయూ అధ్యక్షుడు ప్రభాకర్, కౌన్సిలర్ మణికంఠ గౌడ్, రాణె ఇంజిన్ వాల్వ్స్ , సనోఫి, మయూర, శీలఫోం ఉద్యోగుల సంఘాల ప్రధాన కార్యదర్శులు నర్సింహ చారి, సత్యనారాయణ శ్రీను, సయ్యద్ సిరాజుద్దీన్, సభ్యులు శ్రీనాథ్, చిల్లా నవీన్‌కుమార్, నరేశ్, భీము నాయుడు, స్మరణకుమార్, జయజ్యోతి పాల్గొన్నారు.

అదృశ్యమైన మహిళ ఆచూకీ లభ్యం

మేడ్చల్, ఫిబ్రవరి 11: అనారోగ్య కారణాలతో ఇంట్లో నుంచి వెళ్లిపోయిన మహిళ ఆచూకీని మూడు గంటల్లో పోలీసులు కనుగొన్నారు. మేడ్చల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో ఈ ఘటన జరిగింది. సీఐ నర్సింహారెడ్డి కథనం ప్రకారం...శామీర్‌పేట మండలం మురహరిపల్లి దేవరగుడి లలిత, మహేశ్ దంపతుల కూతురు మంజులకు వివాహమైంది. గర్భంతో ఉన్న ఆమె కొంత కాలంగా అనారోగ్య సమస్యలతో బాధపడుతుంది. ఈ క్రమం లో శనివారం పుట్టింటికి వచ్చిన ఆమె ఎవరికి చెప్పకుండా వెళ్లిపోయింది. పోలీసులకు ఫిర్యాదు చేయగా..సెల్‌ఫోన్ సిగ్నల్ ఆధారంగా కామారెడ్డిలో ఉన్నట్టు గుర్తించి.. మంజులను తల్లిదండ్రులకు అప్పగించారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

మేడ్చల్, ఫిబ్రవరి 11: మేడ్చల్ పట్టణంలోని 11కేవీ సూర్యనగర్ ఫీడర్ పరిధిలో విద్యుత్ తీగలకు అడ్డుగా ఉన్న చెట్ల కొమ్మలను తొలగించనున్న కారణంగా సోమవారం ఉదయం 10 నుంచి సాయం త్రం 5 గంటల వరకు ఆర్టీసీ కాలనీ, సూర్యనగర్, మల్లికార్జునగర్ కాలనీలకు విద్యుత్ కోత అమలవుతుందని ఏఈ శశిధర్ రెడ్డి పేర్కొన్నారు.

అలియాబాద్ సబ్‌స్టేషన్ పరిధిలో..

శామీర్‌పేట: అలియాబాద్ విద్యుత్ సబ్ స్టేషన్ పరిధి 11కేవీ ఎంసీపల్లి ఫీడర్ పరిధిలో సోమవారం ఉదయం 10 నుంచి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపి వేస్తున్నట్లు ఏఈ శ్రీనివాస్‌గౌడ్ తెలిపారు.



యువకవి వెంకట రమణాచార్యులను సన్మానిస్తున్న కవులు, రచయితలు

సమాజ చైతన్యానికి అక్షరమే ఆయుధం

నేరేడ్‌మెట్, ఫిబ్రవరి 11 : సమాజ చైతన్యానికి అక్షరమే ఆయుధం అని ఆంధ్రప్రదేశ్ జానపద సాహిత్య అకాడమీ అధ్యక్షులు పొట్లూరి హరికృష్ణ అన్నారు. ఆదివారం సూర్యపేట జిల్లా కోదాడలో కవియాత్ర అనే కార్యక్రమాన్ని సిలివెరు సాహితీ కళాపీఠం, కవి యాత్ర సంస్థ ఆధ్వర్యంలో కోదాడ నుంచి నడిగూడెం రాజావారి కోటవరకు ప్రేమ, శాంతి, జ్ఞానం అనే అంశంపై అక్షర చైతన్య యాత్ర నిర్వహించారు. ఈసందర్భంగా అక్షర కౌముది సంస్థ అధ్యక్షులు తులసి వెంకట రమణాచార్యులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో కవులు, రచయితలు పాల్గొన్నారు.

అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సమస్యను పరిష్కరిస్తాం

రామంతాపూర్, ఫిబ్రవరి 11: రామంతాపూర్ డివిజన్‌లోని కామాక్షిపురంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సమస్యను పరిష్కరిస్తామని కార్పొరేటర్ బండారి శ్రీవాణి అన్నారు. ఆదివారం డివిజన్‌లోని కామాక్షిపురం వీధినంబర్ 7లో పర్యటించారు.కొత్త లైన్ వేయాలని, కొత్త సీసీ రోడ్డు వేయాలని స్థానికులు కార్పొరేటర్ దృష్టికి తెచ్చారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ సమస్యను అధికారుల దృష్టికి తీసుకెళ్లి త్వరగా పనులు చేపడుతామన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు దుర్గేశ్,ప్రధాన కార్యదర్శి నారాయణ దాసు,రవి, లింగం,లక్ష్మణ్, వెంకటేశ్,రమేశ్,కాలనీ వాసులు పాల్గొన్నారు.

ఎన్జీవోఎస్ కాలనీలో చోరీ..

మేడ్చల్, ఫిబ్రవరి 11 : మేడ్చల్ పట్టణంలోని ఎన్జీవోఎస్ కాలనీలో శుక్రవారం రాత్రి దొంగతనం జరిగింది. పోలీసుల కథనం ప్రకారం...మేడ్చల్ పట్టణంలో ఎన్జీవోస్ కాలనీలో గౌరీశ, తన కొడుకు నాగేశ్‌తో కలిసి నివాసం ఉంటున్నాడు. ఆయన శుక్రవారం మధ్యాహ్నం ఇంటికి గడియపెట్టి, మూసాపేటలో ఉన్న కూతురు వద్దకు వెళ్లాడు. శనివారం ఉదయం చూడగా గ్రిల్ తొలగించి ఉంది. లోపలికి వెళ్లి కూడా 2 తులాల బంగారు రింగులు, కొంత నగదు పోయినట్టు గుర్తించారు. ఈ మేరకు పోలీస్‌లకు ఫిర్యాదు చేశారు.

సమ్మెను జయప్రదం చేయాలి

కాప్రా, ఫిబ్రవరి 11: ఈనెల 16న దేశవ్యాప్త కార్మికుల సమ్మె గ్రామీణ బంద్‌ను జయప్రదం చేయాలని సీఐటీయూ రాష్ట్రప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్‌రావు పిలుపు ఇచ్చారు. చర్లపల్లి పారిశ్రామిక వాడలోని సురానా చౌరస్తాలో కార్మిక సంఘాల ప్లాట్‌ఫామ్ ఆఫ్ యూనియన్స్ ఆధ్వర్యంలో సీఐటీయూ చర్లపల్లి ప్రధాన కార్యదర్శి జి.శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన సదస్సుకు భాస్కర్‌రావు హాజరై ప్రసంగించారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఎస్.శంకర్‌రావు, ఐఎఫ్‌టీయు జిల్లా కార్యదర్శి ఎస్.శివ బాబు, ప్రతినిధులు ప్రవీణ్, జే.చంద్రశేఖర్, శ్రీకాంత్, సత్యనారాయణ, శ్రీనివాసులు, గణేశ్, నరసింహ, వెంకటేశ్, బాలరాజు, మొయిన్‌పాషా పాల్గొన్నారు.

విజయవంతం చేయండి..

బోడుప్పల్, ఫిబ్రవరి11: ఈనెల 16న దేశవ్యాప్తంగా కార్మికులు చేపట్టిన గ్రామీణ భారత్ బంద్‌ను విజయవంతం చేయాలని ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి నందూరి కరుణకుమారి పిలుపునిచ్చారు. ఈ మేరకు బోడుప్పల్ మున్సిపల్ కార్యాలయం పరిధిలోని ఇందిరానగర్ చౌరస్తాలో ఏఐటీయూసీ మండల కార్యదర్శి దండు రమేశ్, సీపీఐ మండల కార్యదర్శి రచ్చ కిషన్‌తో కలిసి సమ్మెకు సంబంధించిన గోడ పత్రికను ఆవిష్కరించారు. కార్యక్రమంలో నాయకులు ఐలయ్య, అన్వర్, కనకయ్య, సోమరాజు, వెంకటమ్మ, రాంచందర్, లక్ష్మి, మణెమ్మ తదితరుల పాల్గొన్నారు.

'స్నేహ' హస్తం

మేడ్చల్, ఫిబ్రవరి 11 : చిన్ననాటి మిత్రుడి కుటుంబానికి మిత్రబృందం స్నేహహస్తం అందించింది. అనారోగ్యంతో మృతి చెందిన మిత్రుడి కుటుంబాన్నిఊరికే వదిలివేయకుండా మిత్రబృందం ఏకమై చేయూతనివ్వాలని నిర్ణయించుకొని, కార్యచరణ పెట్టారు. మేడ్చల్ జిల్లా పరిషత్ 1991 సంవత్సరం పదో తరగతి బ్యాచ్‌కు చెందిన కుమార్ 10 రోజుల కిందట అనారోగ్యంతో మృతి చెందాడు. ఆయనతో చదువుకున్న మిత్రులు పలువురు తల కొంత మొత్తాన్ని విరాళం సేకరించారు. రూ.20వేలను కుమార్ కుటుంబ సభ్యులకు ఆదివారం అందజేశారు. ఆయన కూతుళ్ల చదువు కోసం బాధ్యత తీసుకుంటామని, ఏ కష్టం వచ్చిన ముందుంటామని హామీ ఇచ్చారు.

రాజగోపురం నిర్మాణానికి పూజలు

మల్కాజిగిరి, ఫిబ్రవరి 11: అల్వాల్ సర్కిల్ ఓల్డ్ అల్వాల్‌లోని శ్రీ సీతారామచంద్ర స్వామి దేవస్థానంలో రాజగోపురం నిర్మాణానికి ఆదివారం భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన అర్చకులు సంపత్, ఆచార్యులు రాజశేఖర్, రామాలయ కమిటీ అధ్యక్షుడు పరంధామ, చంద్రప్రకాష్ రావు, రంగారావు, చలపితిరావు, రఘుపతి రావు, తిరుమలరావు, రవీందర్ రావు, గోపికృష్ణ, పాపారావు, అలివేలు మంగ తదితరులు పాల్గొన్నారు.

నేడు రుద్రాభిషేకం

కీసర, ఫిబ్రవరి 11: కీసరగుట్టలో సోమవారం స్వామివారికి గర్భాలయంలో మహాన్యాస పూర్వక రుద్రాభిషేకాన్ని నిర్వహిస్తున్నట్లు ఆలయ చైర్మన్ తటాకం నాగలింగంశర్మ తెలిపారు.

దుర్గామాతకు ప్రత్యేక పూజలు

ఘట్‌కేసర్,ఫిబ్రవరి11: నియోజకవర్గ బీఆర్ఎస్ ఇన్‌చార్జి చామకూర భద్రారెడ్డి ఘట్‌కేసర్ మండలం కొర్రెముల్ గ్రామ పంచాయతీ పరిధిలోని మార్వాడీ ఆయూమాత ఆలయంలోని దుర్గామాతకు ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో కొర్రెముల మాజీ సర్పంచ్ వెంటకేశ్ గౌడ్, మాజీ వార్డు సభ్యులు, బీఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

'ఔటర్'పై పోలీసుల తనిఖీ

ఘట్‌కేసర్,ఫిబ్రవరి11: ఘట్‌కేసర్ ఔటర్ రింగ్ రోడ్డు టోల్‌ప్లాజా వద్ద ఆదివారం పోలీసులు తనిఖీలు చేశారు.అడిషనల్ డీసీపీ ప్రసాద్ రావు,ఉప్పల్ ఉమెన్ పోలీస్టేషన్ సీఐ మంజు ల, ఘటకేసర్ పోలీసులు వాహన తనిఖీ చేస్తుండగా అనుమానంగా వస్తున్న కారును ఆపి తనిఖీ చేయగా,మధ్యప్రదేశ్ నుంచి అక్రమంగా తీసుకొస్తున్న మద్యాన్ని పోలీసులు పట్టుకున్నారు.కారులోని వ్యక్తులు బారుపాటి జగన్‌మోహన్,రామన్నపేట్,మేరెడ్డి ప్రశాంత్‌రెడ్డి, వనపర్తి జిల్లా మణిగిల్ల గ్రామంగా పోలీసులు గుర్తించారు.మధ్యప్రదేశ్ కొల్లాపూర్ నుంచి అనుమతి లేకుండా తీసుకొస్తున్న 84 సిగ్నేచర్ బాటిళ్ళు,రాయల్ స్టాగ్12, ఆఫీసర్ ఛాయిస్ 96 మద్యం బాటిళ్ళను,కారును స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు పేర్కొన్నారు.

విద్యార్థులకు అభినందనలు

మేడ్చల్, ఫిబ్రవరి 11: నగరంలో జరిగిన అంతర్జాతీయ కరాటే పోటీల్లో మేడ్చల్ పట్టణానికి చెందిన 369 షటోకాన్‌లో శిక్షణ పొంఇన విద్యార్థులు బంగారు, రజత పతకాలను సాధించారు. పతకాలు సాధించిన విద్యార్థులను ఫౌండర్ సాయికుమార్, కోచ్‌లు అక్షయ, మంజుశ్రీ, వరుణ్‌తేజ్‌లను ప్రత్యేకంగా అభినందించారు.

గుర్తు తెలియని వ్యక్తి మృతి

ఉప్పల్, ఫిబ్రవరి 11: గుర్తు తెలియని వ్యక్తి మృతిచెందిన ఘటన నాచారం పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం ..నాచారం దుర్గానగర్‌లోని మౌలాలి రైల్వే గేట్‌కు ఎదురుగా ఓ వ్యక్తి పడిపోయి ఉన్నాడు. సమాచారం అందుకున్న పోలీసులు వచ్చి చూడగా మృతి చెంది ఉన్నాడు. కేసు దర్యాప్తులో ఉన్నది.

PUBLIC NOTICE

The general public are here by informed that, my client **Nanduri Suguna** W/o. N.Ram Babu, aged about 33 years, Occ: Private Employee, Mobile:9395526049,R/o. H.No: 14-10, Flat No.102, Bhasker Nilayam, Madhusudhan Nagar, Near Vijaya Mary School, Malkajgiri, Medchal-malkajgiri District, Telangana- 500047 is intending to purchase residential **House bearing No. 9-171/1, situated on plot No.78 with land measuring area 222.22 Sq.Yds or 185.78 Sq.Mts in survey No. 657 & 658 situated at Venkateshwara Nagar Colony, Malkajgiri Municipality, Medchal-malkajgiri District with a R.C.C Roofing of a total Plinth area of 750 Sq.Ft** and falls under the Jurisdiction of Sub-District and Registration District, from owners **1. K. Dharmender**, S/o.J.Kamalathan, Aged About 55 years, Occ: Business, **2. D. Saritha,** W/o.K. Dharmender, aged about 50 years, Occ: Lecturer, both are residents of H.No. 19-95/A, Shiva Bramarambika Apartments, Flat No.302, Gautam Nagar, Malkajgiri, Medchal-malkajgiri District.

Any person or persons having any objection/s, charge, claim of whatever nature over the above mentioned property or any part thereof, they may contact me with their objections or claims, if any, with supporting documents within Seven days from the date of publication of this Notice. Otherwise, my client shall proceed with the intended sale transaction with above named owners by treating the said land as free from third party claims. Any objections or claims made or received thereafter shall not be binding on my client.

Sd/- **L.LAXMAN** (Advocate)
Off: 1-9-295/27/6/A, Achutha Reddy Lane, Vidyanagar, Hyderabad- 500044.
Mobile: 7731975461

క్షత్రియుల అభివృద్ధికి కృషి చేస్తా..

మల్కాజిగిరి/నేరేడ్‌మెట్, ఫిబ్రవరి 11: క్షత్రియుల అభివృద్ధికి కృషి చేస్తామని మల్కాజిగిరి పురగిరి క్షత్రియ సంఘం అధ్యక్షుడు దిడ్డి రాజు అన్నారు. ఆదివారం మల్కాజిగిరిలోని బొల్లంపల్లి రెసిడెన్సీలో మాజీ అధ్యక్షుడు గొర్ల రాజశేఖర్ అధ్యక్షతన సర్వసభ నమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు దిడ్డి రాజు మాట్లాడుతూ.. పురగిరి క్షత్రియుల సంక్షేమం కోసం కృషి చేస్తామని అన్నారు. తర్వలో కుల బంధువుల ఆత్మీయ సమావేశం నిర్వహిస్తామని అన్నారు. సర్వసభ్య సమావేశంలో నూతన అధ్యక్షుడిగా దిడ్డి రాజు, ప్రధాన కార్యదర్శిగా శ్రీరామ్ విజయ భాస్కర్, కోశాధికారిగా తోట రాజేష్ ఎన్నికైయ్యారు. ఈ కార్యక్రమంలో స్టేట్ అసోసియేట్ సెక్రటరి సుంకరి ఆనంద్, గ్రేటర్ హైదరాబాద్ గౌరవ సలహాదారు దొంగరి మనోహర్, గౌరవ సలహాదారు మంచాల సురేశ్, రంగారెడ్డి జిల్లా సోషల్ మీడియా ఇన్‌చార్జి మేకల మహేష్, ముద్దసాని రాంచందర్, పోతరాజు శ్రీనివాస్, సంజీవ్, అనిల్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

స్నేహశీ